విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 25 ఆగస్టు 2024 8 పేజీలు

విద్యార్థులకు అస్వస్థత

- బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ఘటన
- ల్యాబ్‌లో విష వాయువులు పీల్చిన విద్యార్థులు
- ఊపిరాడక ఆసుపత్రికి తరలించిన స్కూల్ యాజమాన్యం
- ఘటనపై పలువురు ఆరా

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సైన్స్ ల్యాబ్‌లో చేసిన ప్రయోగంకు విద్యార్థులు కొన్ని పదార్థాలు కలపటంతో విడుదలైన విష వాయువులు పీల్చి 25 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురైన ఘటన శనివారం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని బాపట్ల మండలం సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రయోగం చేసి విద్యార్థులకు చూపించారు. ఆ సమయంలో టేబుల్‌పై క్లోరోఫిల్, యాసిడ్, నిమ్మఉప్పు వంటి ద్రావణాలు ఉంచారు. ప్రయోగం పూర్తయిన తర్వాత ఉపాధ్యాయురాలు ల్యాబ్ నుంచి బయటకు వెళ్ళగానే విద్యార్థులు తమతో తెచ్చుకున్న పంచదార, కాపీపొడిని వాటితో కలిపి అందులో శానిటైజర్ పోసి టిష్యూ పేపర్‌లో పోసి కొంతమంది వాసన చూపించారు. ఆ సమయంలో అక్కడ పొగలు వచ్చి దుర్వాసన విష వాయువులు వ్యాప్తి చెందడంతో 6,, 7వ తరగతి గదిల్లోకి వ్యాపించ టంతో విద్యార్థులకు ఊపిరాడక శ్వాస తీసకోవ టంలో ఇబ్బంది పడుతూ పరుగులు తీశారు. గమనించిన స్కూల్ యాజమాన్యం వెంటనే అక్కడ కొంతమందికి ప్రథమ చికిత్స చేయించి హుటాహుటీనా బాపట్ల ఏరియా వైద్యశాలకు తీసుకొచ్చారు. ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దార్థ ఆధ్వర్యంలో వైద్య బృందం స్పందించి తక్షణమే సేవలందించారు. మధ్యాహ్నం 3 గంటలు తర్వాత విద్యార్థులంతా కోలుకున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉండటంతో కుటుంబ సభ్యులు వచ్చి పిల్లలను

-మిగతా 2లో ...

డి ఛానల్ కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బిఎన్, డాక్టర్ నూకసాని తదితరులు

కొత్త ఛానల్ రావడం అభినందనీయం

విశాలాంధ్ర- ఒంగోలు : ఒంగోలులోని ట్రంకు రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన వెంకటరమణ బ్రాడ్ కాస్టింగ్ డి ఛానల్ కార్యాలయాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, బిజెపి ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ యోగయ్య యాదవ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒంగోలుకు కొత్త ఛానల్ రావడం అభినందనీయమన్నారు. విజయవాడ

-మిగతా 2లో ...

వినూత్న ప్రణాళికలు రూపొందించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సరికొత్త విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసేలా శాఖల వారీగా జిల్లా అధికారులు వినూత్నంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి పరంగా జిల్లా ఏ విధంగా ఉండాలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాల్సి ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో శనివారం ప్రకాశం భవనంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈదిశగా ఇప్పటివరకు చేపట్టిన చర్యలను శాఖల వారీగా ఆమె సమీక్షించారు. శాఖల వారీగా రెగ్యులర్ ఉండే టార్గెట్లను సాధించడంపై దృష్టి పెట్టడానికే పరిమితం కావద్దనీ, మన జిల్లాలో ఉన్న అవసరాలు, స్థానిక యువతలోని శక్తి సామర్థ్యాలు, మార్కెట్ అవసరాలు నూతన ధోరణులను గమనించి ఆదిశగా జిల్లా అభివృద్ధి సాధించేలా దూరదృష్టితో ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా వ్యవసాయం- అనుబంధ శాఖలు,

-మిగతా 2లో ...

గ్రామాభివృద్ధికి దాతలు చొరవ చూపాలి : మంత్రి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల అభివృద్ధిలో దాతలు చొరవ చూపాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో శనివారం సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందన్నారు. వాటిని అమలు చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామస్తులు ఐక్యంగా సహాయ సహకారాలు అందించాల న్నారు. దాతల తోడ్పడుతో మౌలిక వసతులను సమకూర్చుకొని అభివృద్ధి దిశగా పయనించాలన్నారు. మారెళ్ళ గ్రామ సమీపంలో ప్రముఖ సినీ నటులు కొల్లా అశోక్ కుమార్ సహకారంతో సోలార్ జనరేటర్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్

-మిగతా 2లో ...

వివాహంలో విధ్వంసం

ఐదుగురికి గాయాలు
మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధం

2లో

వేగ శ్రీ జువెలరీ అండ్ డైమండ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక కర్నూల్ రోడ్‌లోని కెవి రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన వేగ శ్రీ గోల్డ్ అండ్ డైమండ్స్ ఎగ్జిబిషన్ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వేగాశ్రీ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న నందమూరి బాలకృష్ణ స్ఫూర్తితో ఒంగోలు నగరానికి చెందిన ప్రజలు ఎగ్జిబిషనును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాదుకు చెందిన ఈ కార్పొరేట్ జ్యువెలరీ షాపు ఒంగోలు ప్రజలకు నూతన డిజైన్లను పరిచయం చేయటం కోసం ఈ ఎగ్జిబిషన్

-మిగతా 2లో ...

అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)

సిటీ కేబుల్ వారి సహకారంతో ఒంగోలులో డి ఛానల్ ద్వారా వార్తలే కాకుండా వినోదం కూడా అందించడం మంచి పరిణామం అన్నారు. స్థానికంగా జరిగే వార్తలకు ప్రజలు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఈ రోజులలో ఇటువంటి చానల్స్ రావటం శుభ పరిణామన్నారు. జిల్లా వాసులు ఈ చానల్స్ చూసి వినోదం పొందాలని కోరారు. టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ చానల్స్ ద్వారా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారానికి న్యూస్ చానల్స్ దోహదపడాలని కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ వార్తలతో పాటు ప్రజలు స్థానిక వార్తలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా డి చానల్ యాజమాన్యం మంచి కార్యక్రమాలు రూపొందించి ప్రచారం చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ విజయవాడ సిటీ కేబుల్ వారి సహకారంతో డాక్టర్ సీతారామయ్య నేతృత్వంలో ఏర్పాటుచేసిన డి ఛానల్ ద్వారా డి న్యూస్, డి మూవీస్, డి మ్యూజిక్, డి గోల్డ్ వంటి చానల్స్ కూడా ప్రచారం చేయటం గొప్ప విషయం అన్నారు. ఛానల్ వేగంగా అభివృద్ధి చెంది జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, విజయవాడ సిటీ కేబుల్ యాజమాన్యం కృష్ణమోహన్, సింగరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రూపొందించాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమలు, ప్రాజెక్టు, హౌసింగ్, పర్యాటకం, ఐ.సి.డి.ఎస్., ఆర్.డబ్ల్యు.ఎస్., ఆర్.అండ్బి., రవాణా, విద్య, వైద్యం, సంక్షేమం, విద్యుత్, నైపుణ్యాభివృద్ధి శాఖలు సృజనాత్మకంగా ఆలోచించాలని ఆమె చెప్పారు. జిల్లా నుంచి పంపించే ప్రణాళికలు అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం విధానపరమైన కొత్త నిర్ణయాలు తీసుకునేలా ఉండాలని ఆమె అన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని శాఖలు నివేదికలు రూపొందించి తనకు అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేశారన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఒంగోలుకు ఇటువంటి కార్పొరేట్ సంస్థలు వరుసగా రావడం అభినందనీయమన్నారు. వేగశ్రీ మేనేజర్ బాలు మాట్లాడుతూ శని ఆదివారాలలో జరిగే ఈ ఎగ్జిబిషన్ను జిల్లా వాసులు జయప్రదం చేయాలని కోరారు.

చొరవ చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గ్రామ సభలకు శ్రీకారం చుట్టారన్నారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సాధ్యమని అన్నారు. గ్రామాల్లో విద్య, వైద్యం, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ, మరుగుదొడ్లు, మంచినీరు, నిర్మాణాల వంటివి కనీస మౌలిక సదుపాయాలను సమకూర్చుకునేందుకు స్థానిక సంస్థలను పరిపుష్టి చేయాలన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలతో నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజాపాలన అందించేందుకు గ్రామ సభలు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా దాతలు దాతృత్వం అభినందియమన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, దర్శి నియోజకవర్గ టిడిపి నాయకులు కడియాల లలిత సాగర్, నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల అభివృద్ధే ఏపీజీబీ లక్ష్యం

విశాలాంధ్ర-మార్కాపురం : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మార్కాపురం ప్రాంతీయ కార్యాలయం పరిధిలో పనిచేసే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ల సమావేశం శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎం రఘురాం, హెడ్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ ఎస్ కె.రసూల్ సాహెబ్, రీజనల్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ భువనేశ్వర్ మరియు బిజినెస్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజినెస్ కరస్పాండెంట్ల పనితీరును రివ్యూ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎం సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకుల్లో నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ తమ పరిధిలో ఉన్న ఖాతాదారులకు అందిస్తున్న వివిధ డిపాజిట్ పథకాలు, రుణ సౌకర్యాలు, సామాజిక భద్రతా స్కీములు గురించి వివరిస్తూ బ్యాంకు పురోభివృద్ధికి బిజినెస్ కరస్పాండెంట్ల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు మంచి పనితీరు ప్రదర్శించిన బ్యాంకు ప్రతినిధులకు అవార్డుల బహూకరణ అందజేయడం జరిగింది. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ప్లాటినం సేవింగ్స్ బ్యాంక్ ఖాతా, ప్లాటినం కరెంట్ ఖాతాల ద్వారా ఖాతాదారులకు ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా వివిధ నగదు జమ మరియు బదిలీ అవకాశాలు కలగచేస్తున్నామని, ఇతర బ్యాంకులు కంటే ఫిక్స్ డిపాజిట్లపై ప్రగతి కుబేర్ పథకం ద్వారా 444 రోజుల కు అధిక వడ్డీ 8.30% చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఖాతాదారుల లావాదేవీల నిర్వహణకు బ్యాంకును సంప్రదించకుండా ఇంటి నుండే నిర్వహించడం కోసం మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు, డిజి ఖాతా, క్యూఆర్ కోడ్స్, యూపీఐ, వాట్సాప్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలను అందిస్తున్నామని అన్నారు. ఖాతాదారులు ఈ పథకాలను విరివిగా ఉపయోగించుకొని బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడాలని ఆర్ఎం కోరారు. రైతులకు వ్యవసాయ రుణాలు, పాడి పశువుల రుణాలు, పొదుపు సంఘాల మహిళలకు రుణాలు, ముద్ర రుణాలు, విశ్వకర్మ రుణాలు, ప్రధానమంత్రి సబ్సిడీ పథకాలు, గృహ నిర్మాణం కొరకు, సోలార్ ఫెన్సింగ్ కొరకు, సోలార్ విద్యుత్ కొరకు వివిధ రకాల రుణాలు పిల్లల ఉన్నత చదువుల కొరకు రుణ సౌకర్యాలు కలుగ చేస్తూ సామాజిక బాధ్యతగా సామాజిక భద్రతా స్కీములు, జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి స్కీములు అందుబాటులో ఉంటున్నట్లు తెలియజేశారు. గ్రామీణ అభివృద్ధికి సహకరించడం కోసం తమ బ్యాంకు ద్వారా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించి వారి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ బ్యాంకు యొక్క డిపాజిట్ రుణ సాంకేతిక జీవిత బీమా వంటి ఆర్థిక సౌకర్యాలను ఆరోగ్య భీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు ఏపీజీబి రీజినల్ మేనేజర్ మహేశ్వరం రఘురాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

వివాహంలో విధ్వంసం

విశాలాంధ్ర-టంగుటూరు : వివాహ వేడుకలో డీజే పాటల కోసం రెండు గ్రామాల యువకులు ఘర్షణపడి విధ్వంసం సృష్టించారు. డీజే పాటల దగ్గర చెలరేగిన వివాదం కాస్త తీవ్ర రూపం దాల్చడంతో ఘర్షణపడి ఐదుగురికి గాయాలు , మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధమైన ఘటన శుక్రవారం పొందూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పొందూరు గ్రామ మాజీ సర్పంచ్ ఎం హనుమంతరావు కుమారుడి వివాహంలో డీజే పాటల కోసం పొందూరు గ్రామానికి చెందిన యువకులు టంగుటూరు వాణి నగర్‌కు చెందిన 20 మంది యువకులకు వివాదం చెలరేగింది. ఈ వివాదం చెలరేగడంతో పెళ్లిలో ఘర్షణ వాతావరణం నెలకొంది, వివాహానికి హాజరైన పెద్దలు సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వివాదం శృతిమించి కొట్లాటకు దారితీసింది. ఈ ఘర్షణలో ఐదుగురికి గాయాలు కావడంతో పొందూరు టంగుటూరు గ్రామాలకు చెందిన యువకులను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అంతటితో ఆగకుండా మూడు ద్విచక్ర వాహనాలకు నిప్పంటించారు. ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ ఉండడంతో వాహనాలు క్షణాలలోనే అగ్నికి ఆహుతి అయ్యాయి. ఘర్షణ విషయం తెలుసుకున్న టంగుటూరి ఎస్సై నాగమల్లేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు గ్రామాల మధ్య జరిగిన ఘర్షణలను పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు.

వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-సీఎస్ పురం : మండలంలోని కోవిలంపాడు గ్రామంకు చెందిన తెలుగు దేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ ఏకైక కుమార్తె వివాహానికి కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గురు విద్యార్థులు గల్లంతు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పొదిలి రోడ్ లోని సాగర్ కాలువలో ప్రమాద శాత్తు కాలువలో పడి ముగ్గురు విద్యార్థులు గల్లంతయ్యారు. దర్శి మండలం కొర్లమడుగు, కొత్తపల్లి, లక్ష్మి పురం గ్రామాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు గల్లంతు అవ్వగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పార్టీ వైసీపీ నాయకుడు దానియల్ రెడ్డి కుమారుని మృతదేహం బయటకు రాగా దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో దర్శిశాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రవి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండల తహసీల్దార్‌గా పి రవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయం నుంచి సింగరాయ కొండకు నియమించబడ్డారు. రెవెన్యూ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

అస్వస్థత (మొదటిపేజీ తరువాయి)

తీసుకెళ్లారు. విద్యార్థులలో మధురియా అనే బాలిక జ్వరంతో బాధపడుతూనే స్కూల్‌కు వెళ్లి విషవాయువులు భారీనపడింది. ఆవిద్యార్థినీ ఆసుపత్రిలోనే ఉండి చికిత్స పొందుతుంది. షణ్ముఖ అనే మరొక విద్యార్థికి ఈసిజి తీయగా ఆ బాలుడికి సమస్య ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అయితే విషవాయువు వల్ల వచ్చిన సమస్యకాదనే గతంలోనే ఈ సమస్య ఉన్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దార తెలిపారు. ఘటనకు సంబంధించి వివరాలను తెలపాలని సీఎంవో నుంచి ఆధికారులకు ఆదేశాలు వచ్చాయి.

బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు విషయం తెలిసిన వెంటనే ఏరియా వైద్యశాలకు హుటాహుటిన వెళ్లి ఘటన గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయంలో జరిగిన ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుంటున్నామని విద్యార్థులు పీల్చిన ఆయా పదార్థాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు.

ఘటనపై ఎంపీ తన్నేటి, ఎమ్మెల్యే వేగేశన ఆరా

బాపట్ల జిల్లా సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో జరిగిన ఘటనపై ఎంపీ తన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మలు ఆరా తీశారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి, జాయింట్ కలెక్టర్ సుబ్బారావుకు ఫోన్ చేసిన ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు వైద్యుల నుంచి అడిగి తెలుసుకుంటున్నారు. విద్యార్థులంతా పూర్తిగా కోలుకునేంత వరకు సేవలు అందించాలని ఆసుపత్రి సూపరిడెంట్ సిద్దార్థను ఆదేశించారు.

మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి : లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన దర్శి, దొనకొండలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మి చేపట్టారు. ప్రజాపాలన అందించే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు వలె ముందుకు తీసుకెళు తున్నారు. కొద్దిరోజుల పాలనలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజా రంజకంగా పాలన అందిస్తున్నారు. ఇందుకు తోడు ప్రకృతి దేవుడు కరుణించాడు. డ్యాములు నిండాయి రైతులకు కూడా మంచి రోజులు వచ్చాయి. ఈ వర్షాల సీజన్లో భవిష్యత్తు తరాల ఆరోగ్యం కోసం ప్రకృతిని పరిరక్షించేందుకు మొక్కల పెంపకాన్ని అందరూ ప్రోత్సహించాలి. ఒక యజ్ఞం వలె ప్రతి ఇంట్లో ప్రతి పల్లెలో ప్రతి వీధిలో మొక్కలు పెంచే మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. మీ ఇంట్లో మీ బిడ్డ జన్మించిన మీ బర్తడే జరుపుకున్న ఇలా ఏ వేడుకైనా గుర్తుగా ఒక మొక్క నాటి ఆ మొక్కను ప్రకృతికి మనకోసం మన ఆరోగ్యం కోసం పెంచుకొని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గం లోని ప్రతి పల్లెలో ప్రతి మండల కేంద్రంలో దర్శి పట్టణంలో మొక్కలు పెంచే కార్యక్రమానికి అందరూ శ్రీకారం చుట్టాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు. దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని చినగానిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోటాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కొప్పుల ప్రణతి, ద్వితీయ బహుమతి పోశం తనూజ్, తృతీయ బహుమతి నెరెళ్ళ అజయ్‌లకు బహుమతులను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాగులూరి శ్రీకాంత్ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు వివి శివారెడ్డి ఉపాధ్యాయులు కెపి లక్ష్మిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ చినగానిపల్లె మాజీ సర్పంచ్ మాగులూరి లక్ష్మయ్య పేరు మీద ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి శివారెడ్డి కెపి లక్ష్మి రెడ్డి షేక్ మౌలాలి మోదాల రఘు ఉపనగస్ల కాశింవలి పిక్కిలి వేంకటరమణ పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తిరగల దిన్నె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో సీతారాముల లక్ష్మణ విగ్రహాల ప్రతిష్ఠానివారం వైభవంగా జరిగింది. కార్యక్రమాల్లో కాబోయే కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, హుస్సేన్ రావు యాదవ్, కావిటి సుబ్బయ్య, ఇరి కోటిరెడ్డి, పిడుగు శ్రీనివాసులు, కె.వి.ఆర్, షేక్ నాయబ్ రసూల్, ఆవుల రవణమ్మ, గుత్తి రాజా, మండ్ల మల్లికార్జున్, వాయినేని రాఘవ, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

జెమిని రెడీమేడ్ షాపు ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : నాణ్యమైన దుస్తులను సరసమైన ధరలకు వినియోదారులకు అందించి మన్నలు పొందాలని టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కాబోయే కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీ నరసిం హారావులు అన్నారు. శనివారం పట్టణంలోని నెల్లూరు రోడ్డులో జెమిని రెడీమేడ్ షాపులు మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడి మాట్లాడుతూ వినియోగదా రుల ఆదరాభిమానాలతో వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షాప్ యజమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బత్తుల ఏడుకొండలు పాల్గొన్నారు.

ఉపాధి కోర్సులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు : మారుతున్న కాలానికి అనుగుణంగా, నేటి సమాజంలో యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధిని కల్పించే నూతన కోర్సులను ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో రానున్న విద్యా సంవత్సరం నుంచి ఏర్పాటు చేసేందుకు తప్పకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కుదుముల అనీలా కుమారి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం ఆమె ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తిని మర్యాద పూర్వకంగా కలిసి అనేక అంశాలపై మాట్లాడారు. యూనివర్సిటీలో ప్రస్తుతం అనేక సాంప్రదాయక మైన కోర్సులు, వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అయితే కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే కాకుండా, ప్రైవేటు సంస్థల్లో, ప్రైవేటు రంగంలో యువకులు స్థిర పడేందుకు అవసరమైన నూతన కోర్సులను ప్రవేశ పెట్టడం ద్వారా నిరుద్యోగాన్ని కొంత మేరకు తగ్గించ వచ్చునని ఆమె పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులు దృష్టిలో ఉంచుకుని నేటి యువతకు ఉపాధిని కల్పించే స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో ప్రవేశ పెట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ అనీలా కుమారి అన్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ పరిధిలో మాస్టర్స్ డిగ్రీ నందు విద్యార్థులకు అందుబాటులో లేనటువంటి ఎం.బి.ఏ హెూటల్ మేనేజ్మెంట్, ఎం.బి.ఏ. హస్పిటల్ మేనేజ్మెంట్, ఎం.బి.ఏ. మీడియా మేనేజ్మెంట్ , జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ టోబాటుగా స్కిల్స్ డెవలప్మెంట్ కోర్సులను తప్పకుండా ప్రారంభించాలని డాక్టర్ అనీలా కుమారి ఏకేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తికి వివరించారు. ఈ.సి. సభ్యురాలు డాక్టర్ కుదుముల.అనీలాకుమారి చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి రానున్న విద్యా సంవత్సరం నుంచి సదరు కోర్సులను యూనివర్సిటీ ప్రాంగణంలో నూతనంగా ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలి: ఆపస్

విశాలాంధ్ర-ఒంగోలు : నూతన ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రానున్న దసరా పండుగ కానుకగా మధ్యంతర భృతి (ఐఆర్) 30% ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మర్రిపూడి మండలం లోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యా యులతో సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు కె మల్లికార్జునరావు, జిల్లా కోశాధికారి బివిఎస్ గుణ ప్రసాద్, మరిపూడి మండల బాధ్యులు బివినారాయణ, కే ప్రకాష్ రావులతో కలిసి నిర్వహిం చారు. ఉపాధ్యాయులు అనేక సమస్యలను వారి దృష్టికి తీసు కువచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2023 జూలై 1న పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసిందని, నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక పీఆర్సీ కమిషనర్ రాజీనామా చేశారని, నూతన ప్రభుత్వం పీఆర్సీపై ప్రత్యేక శ్రద్ధ కనబడితే కమిషన్ ఏర్పాటు చేయాలని ఆలోపు దసరా కానుకగా మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు కే మల్లికార్జున రావు, జిల్లా కోశాధికారి బీవీఎస్ ప్రసాద్ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

సామరస్యంగా కేసులు రాజీ చేసుకోండి

విశాలాంధ్ర-గిద్దలూరు : జాతీయలోక్ అదాలత్ సెప్టెంబర్ 14న జరగబోయే సందర్భంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ తరపున గిద్దలూరు కోర్టుల పరిధిలోని ఆరు మండలాల పోలీస్ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధ్యక్షులు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకునేలా పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టవలసినదిగా తెలియజేశారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు కక్షలు వీడి సామరస్య పూర్వకంగా తమ కేసులను రాజీ చేసుకుని, పల్లెలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పవలసిన ఆవశ్యకతను తెలియజేశారు. హెల్మెట్లు తప్పనిసరిగా వాడవలసినదిగా ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిబి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ ఇరు పార్టీలు పరస్పరం ఒకరి మీద మరొకరు ఆవేశంలో పెట్టుకున్న కేసులను రాజీ చేయడానికి ఈ జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ ఇన్స్పెక్టర్ కే .సురేష్ గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి. ఫణికుమార్ ,కోమరోల్ యస్.ఐ కె.మధుసూధన రావు కంభం ఎస్సై బి. నరసింహారావు రాచర్ల మరియు బేస్తవారిపేట ఎస్సైలు అర్ధవీడు హెడ్ కానిస్టేబుల్ మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : గొట్టిపాటి

విశాలాంధ్ర-దొనకొండ: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణం పచ్చదనంతో అలరారుతుందంటూ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులో సర్పంచ్ కొంగలేటి గ్రేస్ దేవానంద్ చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మొక్కలు నాటి నీరు పోసిన ఆమె వాటి రక్షిస్తేనే వృక్షాలుగా ఎదిగి పచ్చదనం ఏర్పడుతుందని, తద్వారా సకాలంలో వర్షాలు పడి కరువును తరిమి కొడుతుందన్నారు. ప్రజలంతా తమ ఇంటి పరిసరాల్లో బాధ్యతగా మొక్కలను నాటాలంటూ లక్ష్మీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎన్.శివకోటేశ్వరరావు, యం.వెంకటేశ్వర్లు, కె.సుబ్బారావు, బి.రాజు, కె.లక్ష్మణ్, భట్టు తదితరులున్నారు.

ర్యాగింగ్, డ్రగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-చీమకుర్తి : బీబీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం యాంటీ ర్యాగింగ్ ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో చీమకుర్తి సీఐ సుబ్బారావు కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ర్యాగింగ్ చట్ట ప్రకారం నేరమని ఎవరైనా ర్యాగింగ్ పాల్పడినట్లు అయితే వాళ్ళు శిక్షార్హులని తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో ర్యాగింగ్ కంటే అత్యంత భూతంలా ఉన్నటువంటిది యాంటీ డ్రగ్స్ అని ఈ డ్రగ్స్‌కి ఎడిట్ అయినటువంటి వారు వారి జీవితాన్ని సర్వనాశనం చేసుకోవడంజరుగుతోందన్నారు. ప్రస్తుతం మన పరిసరాల్లోని చాక్లెట్లు రూపంలోనూ డ్రగ్స్ అందుబాటులోకి రావడం వలన విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ వలన జరిగే నష్టాన్ని తెలియజేయటం పోలీస్ ఆఫీసర్‌గా మా బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోటిరెడ్డి, మిగిలిన అధ్యాపక బృందం కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల సాగుతో రైతు అభివృద్ధి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రైతులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ఇస్తుందని యర్రగొండపాలెం ఉద్యానవన శాఖాధికారి పల్లకీ అదిరెడ్డి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు 12వేల ఎకరాల్లో మిర్చి, ఆకుకూరలు, వివిధ రకాల పల్ల తోటలు సాగు చేస్తున్నట్లు చెప్పారు. డ్రాగన్ ఫ్రూట్ 6 ఎకరాలు, బొప్పాయి 400 ఎకరాలు, దానిమ్మ 200 ఎకరాలు, బత్తాయి 600 ఎకరాలలో సాగు చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా రైతులకు మూడు విడతలుగా ప్రభుత్వం ద్వారా ఒక హెక్టార్ రూ. 16వేలు చొప్పున అందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ బాంబూ మిషన్ ద్వారా హెక్టారుకు రూ.50 వేల చొప్పున రెండు హెక్టార్లకు లక్ష రూపాయలు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. పండ్లతోటలు ఉన్న రైతులు నీటి కుంటలు నిర్మించుకుంటే ప్రభుత్వం ద్వారా రూ.75 వేలు సబ్సిడీ వస్తుందన్నారు. ఉద్యాన తోటలు సాగుచేసే రైతులకు మినీ ట్రాక్టర్ కొనుగోలు చేస్తే లక్ష రూపాయలు సబ్సిడీ లభిస్తుందన్నారు. తైవాన్ స్ప్రే కొనుగోలుకు రూ.10 వేల సబ్సిడి ఉంటుందని వివరించారు. పండ్ల తోటల రైతులకు రూ.4 లక్షల విలువతో నిర్మించుకుంటే రూ.2 లక్షలు ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తుందని తెలిపారు. ఒక రైతుకు రెండు ఎకరాలకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. 5వేల టన్నుల కెపాసిటీ కలిగిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ఎవరైనా ముందుకు వస్తే దానికి రూ.4 కోట్లు ఖర్చయితే, కోటి నలభై లక్షలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు.నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, లేకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

జితేంద్ర కుమార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట మండల నూతన తహశీల్దార్ గా ఎ. జితేంద్ర కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన యర్రగొండపాలెం ఎన్ఫోర్స్మెంట్ డీటీగా విధులు నిర్వర్తిస్తూ తహశీల్దార్ గా పదోన్నతి పొంది బేస్తవారిపేటకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎస్సైగా రవీంద్రారెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట నూతన ఎస్సైగా రవీంద్రారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా బేస్తవారిపేటకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో బేస్తవారిపేటలో పనిచేసిన అనుభవం తనకు ఉందని, మండలంలో శాంతిభద్రతల పరి రక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దర్శి : నియోజకవర్గంలో అధికారులు ప్రజా సమస్యలపై అధికారులు సత్వర సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. దర్శి మండల పరిషత్ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ మండల పరిషత్ సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని అదే విధంగా సమస్యలు పరిష్కారం చూపని అధికారులపైశాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ శాఖ సంబంధించి బండారు వేణుగోపాల్ హాజరయ్యారు. ఆయనపై తూర్పు చౌటపాలెం దర్శిపట్నంలో అనేక ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు దీర్ఘకాలికంగా సమస్య పెండింగ్‌లో ఉన్నాయని శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. వారం రోజుల్లో అందిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పలువురు ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

చర్చి ప్రారంభం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని గుమ్మళ్ళం పాడు గ్రామ అంబేద్కర్ కాలనీలో శనివారం చర్చి ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు విజయ్ కుమార్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ సెక్రెటరీ రంపతోటి అంకారావు తెల్ల మనోజ్ కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపి చేజర్లయ్య పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

చలమయ్యకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-చీమకుర్తి : మన టీడీపీ యాప్ ద్వారా పార్టీ అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారికి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ శనివారం సన్మానించారు. తమ కార్యాలయం వద్ద ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పంపించినటువంటి ప్రశంస పత్రాన్ని అందరికీ అందజేశారు. చీమకుర్తికి చెందిన ముప్పూరి చలమయ్యకు ప్రశంసా పత్రాన్ని బి.యన్. విజయ్ కుమార్ అందజేయడం జరిగింది.

గీతం స్కూల్లో కృష్ణాష్టమి వేడుక

విశాలాంధ్ర-సింగరాయకొండ : గీతం స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణునికి వేష ధారణ, ఫాన్సీ డ్రెస్ పోటీలు, ఉట్టి కొట్టే కార్యక్రమంచేపట్టారు. చిన్నారులు ముద్దు లొలికే చిన్ని కృష్ణుని వేష ధారణ నృత్యాలు ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా ప్రయివేటు విద్యా సంస్థలలో నిర్వహించిన ఫాన్సీ డ్రెస్, నృత్య ప్రదర్శనలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గీత విద్యా సంస్థ చైర్మన్ లక్ష్మణ్ మరియు ప్రిన్సిపల్ తాజురుద్దీన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమతి లేని ప్లాటు కొనుగోలో మోసపోవద్దు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు నగరపరిధిలో అనుమతులు లేని స్థలాలు, ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని నగరపాలక సంస్థ అధికారులు ఓ ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. కార్పొరేషన్ పరిధిలోని పేర్నమిట్ట, ముక్తినూతలపాడు, ఒంగోలు, త్రోవగుంట, కొప్పోలు, గుడిమెళ్ల పాడు, కొత్తమామిడిపాలెం, పెళ్లూరు, వెంగముక్క పాలెం, చెరువుకొమ్ముపాలెం, అన్నవరప్పాడు, నరసాపురం అగ్రహారం ప్రాంతాలలో ఎటువంటి అనుమతులు లేని లేఅవుట్లను గుర్తించామని వారు తెలిపారు. ఇలా అనధికారికంగా వేసిన స్థలము / ప్లాట్ల లేఅవుట్లతో కూడిన జాబితా (377)ను ప్రకాశం జిల్లా వెబ్సైట్‌లో పొందుపరచడం జరిగిందని, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోనూ అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు. ఈ లేఅవుట్ల నందు స్థలము / ప్లాట్లు కొనుగోలు చేయుట చట్టవిరుద్ధమని, వీటికి రిజిస్ట్రేషన్ చేయబడదని, ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని, రోడ్లు, విద్యుత్, నీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించబడవని అధికారులు స్పష్టం చేశారు.

వరి పంట క్షేత్రస్థాయి పరిశీలన

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం శివాజీనగర్ గ్రామంలో వరి పంట పరిశీలన నిమిత్తం రైతులు,వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు కలసి క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. దీనిలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రమేష్ వరిలో వేయు ఎరువులు గురించి మాట్లాడుతూ దుక్కిలో ఒక కట్ట డి.ఏ.పి , పైపాటుగా ఒక యూరియా కట్ట ఒక 20. 20 .0. 13 వేసుకుంటే సరిపోతుందని, కాంప్లెక్స్ ఎరువులను వీలైనంతవరకు తగ్గించాలని,అలాగే వరిలో ఉల్లికోడు నివారణకు ఎనిమిది కేజీల కార్బోఫిరాన్ 3జి గుళికలు చేసుకోవాలని తెలియజేసినారు. జిల్లా వనరుల కేంద్రం నుంచి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎస్. రామ్మోహన్ రావు మాట్లాడుతూ వరిలో తీయు కలిబాటలు గురించి వివరిస్తూ ఈ కలిబాటలు తీయడం వల్ల సరిపడా ఎరువులు మొక్కలుకు అందుతాయని అలాగే గాలి, సూర్య రశ్మి సమపాలలో అందుతాయని,పిలకలు ఎక్కు వగా వస్తాయని తెలియజేసినారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ ఇప్పుడు వేసిన ప్రతి పంటలను తప్పనిసరిగా ఈ పంట నమోదు మీ గ్రామంలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట నమోదు చేయించుకోవాలని, అలాగే పంట నమోదు చేయించుకోవడం వల్ల వచ్చు లాభాలను గురించి పూర్తిస్థాయిలో వివరించినారు. ఈ కార్యక్రమంలో వివిధ సబ్ డివిజన్ల వ్యవసాయ ఉపసంచాలకులు మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-సంతనూతలపాడు : బిఎల్‌వోలు ఇంటింటా ఓటర్ల సర్వేను పగడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి సూచించారు. ఓటర్ల సవరణలో భాగముగా మండలంలోని పేర్నమిట్ట పరిధిలోగల సమత నగర్ పేర్లమాన్యం విరాట్ నగర్ సంతనూతలపాడు మైనంపాడు ఎండ్లూరు గ్రామ పరిధిలో ఇంటింటి ఓటర్ల సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ఫారం నెంబర్ 6,7,8, సవరణలు తొలగింపులు చేర్పులు చేపట్టారు. ఆయా సచివాలయల పరిధిలో బిఎల్‌వోలు చేపట్టిన రికార్డులను తహసిల్దార్ వేమూరి ఆది లక్ష్మి తనిఖీలు చేశారు.

చురుగ్గా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-మద్దిపూడి : మండల కేంద్రమైన మద్దిపూడి గ్రామంలో పంచాయితీ ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. అందులో భాగంగా సచివాలయం నుంచి తూర్పు బజారు వైపు వరకు చేస్తున్నారు. అదేవిధంగా ఎస్సీ కాలనీ సమీపంలో వల్లయపాలెం రహదారి పక్కనే పూడిక తీత పనులు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి పి శ్రీనివాసరావు పారిశుధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. పారిశుధ్య పనులను పంచాయతీ నిర్వహిస్తుండడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఉపాధి కార్యాలయం వద్ద ఏపీఓ టి.దేవయ్య ఆధ్వర్యంలో శనివారం జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక ప్రశాంతంగా జరిగింది. 16వ విడతలో 2023 ఏప్రిల్ నుండి మార్చి 2024 వరకు మండలంలోని 18 పంచాయతీల్లో జరిగిన 883 పనులకు గాను ఆడిట్ బృందం గ్రామాల్లో సభలు నిర్వహించి పనులు పరిశీలించి వివరాలు నమోదు చేశారు. జిల్లా పీడీ బి.అర్జునరావు పాల్గొని పనుల ఫోటోలను, కొలతలను, వివరాలను డిఆర్‌పీలు చదివి వినిపిస్తుండగా పరిశీలించారు. కొద్ది మేర నమోదు లోపాలపై ఆయన సూచన, సలహాలందించారు. పనుల్లో అవకతవకలు జరిగిన వాటికి రికవరీ చేయాలంటూ ఆదేశించారు. సభలో ఎలాంటి గందరగోళం కానీ, అవినీతి ఆరోపణలు కాని జరగలేదు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారి దాసరి సురేష్, ఏఓ సయ్యద్ దావూద్, ఏపీఓ టి.దేవయ్య, ఈసీలు శివరామ్, రమేష్, డిఆర్‌పీలు, విఎన్‌ఏలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఎంఈఓకు సత్కారం

విశాలాంధ్ర-చీమకుర్తి : జిల్లా ఉత్తమ ఎంఈఓగా అవార్డు పొందిన కోళ్ల శివాజీని శనివారం మండల ఏపీటీఎఫ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఏపీటీఎఫ్ అధ్యక్షులు జనరాజుపల్లి యాకోబ్ మాట్లాడుతూ ఎంఈఓ శివాజీ మన మండలానికి రావడం మన అదృష్టమని వారు పని పట్ల కచ్చితంగా వ్యవహరించే తీరు, వారు అందించే సేవలను గుర్తించి అతనికి జిల్లా ఉత్తమ ఎంఈఓగా అవార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల హరిబాబు మాట్లాడుతూ ఎంఈఓ స్కూల్ విజిట్ చేసేటప్పుడు అక్కడ ఉండేటువంటి పరిస్థితులను బట్టి వారు చక్కగా వ్యవహరించే వారిని, పని పట్ల నిబద్ధతతో వ్యవహరించే వారిని అందుకనే వారికి జిల్లా ఉత్తమ ఎంఈఓ అవార్డు వచ్చిందని అన్నారు. పడమటి నాయుడుపాలెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పెట్లూరి రమేష్ ఎడ్యుకేషన్లో పీహెచ్డీ చేయడం వలన వారిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సభ్యులు ఏసుదాస్, ఆదిశేషయ్య, శిరిగిరి శ్రీనివాసరావు, తదితర ఏపీటీఎఫ్ సభ్యులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాలువలో యువకుల గల్లంతుపై లక్ష్మి ఆరా

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం దర్శి బ్రాంచ్ కెనాల్‌లో యువకులు గల్లంతు అయిన సంఘటన స్థలానికి చేరుకొని దర్శి సిఐ వై.రామారావు, ఎస్సై ఎం మురళి అధికారులతో గల్లంతు అయిన వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎలా జరిగిందని అడిగి తెలుసున్నారు. భాదిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. దర్శి బ్రాంచ్ సాగర్ కాలవలో ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు గల్లంతు వారిలో ఒకరు మృతి చెందడం మరో ఇద్దరి ఆచూకీ కోసం వెంటనే గాలింపు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను డాక్టర్ లక్ష్మీ కోరారు. జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో మిగిలిన యువకుల కోసం వెంటనే అధికారులు అప్రమత్తతతో గాలింపులు చేపట్టాలని ఆమె కోరారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో మాట్లాడారు. అవసరం అయితే ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను రప్పించైన మిగిలిన యువకుల ఆచూకీ కనుగొనాలని డాక్టర్ లక్ష్మీ వివరించారు.

సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకుని, భవిష్యత్ బాటకు మార్గదర్శనం చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి యం.రమేష్ అన్నారు. ట్యాబ్స్ ఆధారిత అస్సెస్మెంట్ పరీక్షల సరళిని పరిశీలించడంతో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల,బాలికల గురుకుల పాఠశాల లో జరుగుతున్న పరీక్షలను యంఈ. ఓ.కె.శివాజీ తో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షల గురించి విద్యార్థులతో ముచ్చటించారు. సోషల్ పరీక్షకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 120 మంది, బాలికల గురుకుల పాఠశాల నుండి 84 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలియచేసారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-పర్చూరు: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ తెలిపారు. మండలంలోని కొల్లావారిపాలెం చెరువుకట్టపై రోటరీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు నాగుబడి సుబ్బారావు, నాగభైరు శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, గ్రామస్తులు ఉన్నారు.

బధిరులు విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-పర్చూరు: బధిర విద్యార్థులు విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కేజీఎఫ్ ప్రతినిధి గడ్డిపాటి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని నాగులపాలెంలో గల బధిరుల పాఠశాలలో శనివారం కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ నూతనంగా ఏర్పాటైన సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అధిక మార్కులు సాధించటానికి మెటీరియల్ దోహదపడుతుందని తెలిపారు. కొండ్రగుంటి శివనాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రవాసాంధ్రుడు డాక్టర్ నాగుబడి సుబ్బారావు బధిరుల పాఠశాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కొల్లా రాజ, మల్లాది సురేష్, కొల్లా చౌదరి, కోట శ్రీనివాసరావు, కోట వీరప్రసాద్, కొల్లా సుబ్బారావు, నార్నె చంద్రశేఖర్, బత్తుల సాంబశివరావు, హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇంద్ర బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఆర్టీసీ డిపోలో నూతనంగా రెండు ఇంద్ర బస్సులను స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. చీరాల నుండి హైదరాబాద్‌కు ఏర్పాటు చేసిన బస్సు సర్వీసులో తొలి టికెట్ కొని ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తుందన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అమలు చేయడానికి సీఎం నారాచంద్రబాబు నాయుడు సరియైన ప్రణాళికను రూపొందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి లేక ఇబ్బందులు పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నూతన బస్సుల కొనుగోలుతో పాటు డ్రైవర్లు, సిబ్బందిని నియమిస్తామన్నారు. డిపో మేనేజర్ జె. శ్యామల, అధికారులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఘంటసాల విగ్రహ అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఘంటసాల విగ్రహ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చీరాల ఘంటసాల విగ్రహ కమిటీ ఛైర్మన్ గజవల్లి శ్రీనివాసరావు, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లరెడ్డిలు మాట్లాడుతూ ఘంటసాల పాట తెలుగు భాష ప్రచారానికి బాట అన్నారు. విగ్రహ అభివృద్ధి పనులు ప్రారంభం కావడం అభినందనీయ మన్నారు. మహాగాయకుడుగా, సినీ స్వర్ణయుగానికి, తెలుగు సంగీతానికి తన గానమాధుర్యంతో ప్రాణం పోసిన మహాగాయకులు ఘంటసాల వేంకటేశ్వరరావు అని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన చీరాల కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో నేరెళ్ల దివ్యనారాయణ మూర్తి, పిన్నా శివారెడ్డి, కంకణాల శ్యామ్, ఎస్కె షరీఫ్, మీసాల వెంకటరెడ్డి, ఎస్కె సుభాని, నేరెళ్ల పార్థసారథి పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం పంచాయతీలో సర్పంచ్ నక్కా లలితకుమారి ఆదేశంతో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. పంచాయితీలో రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నారు. తారకరామా నగర్ వద్ద పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టారు. జెసిబి సహాయంతో గుంటలను మట్టితో పూడ్చారు. రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించారు.

వైద్యురాలిపై అఘాయిత్యం చేసిన

నిందితులను శిక్షించాలి

విశాలాంధ్ర-కొల్లూరు : అత్యంత పాశవికంగా కోల్‌కత్తాలోని మెడికల్ కళాశాలలో జూనియర్ డాక్టర్‌పై చేసిన అత్యాచారం, హత్యకు పాల్పడిన అసలైన నిందితులను వెంటనే గుర్తించి కఠిన శిక్ష విధించాలని ప్రజాసంఘాల నాయకుడు బి. సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. శనివారం కొల్లూరులో విద్యార్థులతో వైద్యురాలికి మద్దతుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యురాలిపై జరిగిన ఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరిస్తూ నిందితులపై ఉపేక్ష వహించకుండా కేసులు నమోదు చేయాలని కోరారు. నిందితుల గుర్తింపులో అలసత్వం వహించిన పక్షంలో దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న వైద్య బృందాలకు తోడు ప్రజలు తోడైతే ఉద్యమాన్ని ఆపడం ఎవరి తరము కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తొలుత కొల్లూరు శ్రీచైతన్య, శ్రీసాయివాసవి విద్యా సంస్థల విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థులతో వీధులలో నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి వైద్యురాలి మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

ఆక్స్‌ఫర్డ్ హైస్కూలులో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ఆక్స్‌ఫర్డ్ హైస్కూలులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు వేషధారణలో విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకుంది. శ్రీకృష్ణుని జననం, విశిష్టతలను తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థులకు విశదీకరించారు. విద్యార్థులచే ఉత్సాహంగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాదేండ్ల లక్ష్మయ్య చౌదరి, ప్రిన్సిపాల్ పఠాన్ షాఫియా బేగమ్, సిహెచ్ మాధవి, టీచర్స్ ఉన్నారు.

గ్రామ సభలు నిర్వహించడం ప్రజాస్వామ్య పండుగ

ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించడం ఒక పెద్ద ప్రజాస్వామ్య పండుగ అని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలని బాపట్ల మండలం బేతపూడిలో జరిగిన గ్రామ సభలో ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహించి ఎన్డీఏ కూటమి చరిత్ర సృష్టించిందన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా బాపట్ల మండలం బేతపూడి గ్రామంలో గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామసభలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్‌కు అభినందనలు తెలియచేశారు. 77 ఏళ్ల స్వతంత్ర భారత్ చరిత్రలో ఒక రాష్ట్రం అంతట ప్రజలు పంచాయతీలో పాల్గొనటం ఒక రికార్డు అని అన్నారు. బేతపూడి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఏకుల కుమారి, బాపట్ల ఎంఇఓ ఎస్. నిరంజన్ ప్రత్యేక అధికారి పంచాయితీ కార్యదర్శి మాణిక్యం, గ్రామప్రజలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహనీయుల పేర్లు పెట్టడం అభినందనీయం :శ్రీనివాస్‌రావు

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యాశాఖకు చెందిన పలు పథకాలకు కొత్త పేర్లు ప్రకటించటం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాస్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలకు మార్చిన పేర్లను జీవో పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని పథకాలకు తమ పేర్లు పెట్టుకోగా కూటమి ప్రభుత్వం సుప్రసిద్ధ వ్యక్తుల పేర్లతో వాటిని తీర్చిదిద్దటం హర్షనీయమన్నారు. పాఠశాలలకు వచ్చే విద్యార్థిని విద్యార్థుల తల్లులకు తల్లికి వందనం పేరుతో రూ.15 వేల అందజేస్తారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర పథకం ద్వారా పాఠశాలల్లో చదువుకుంటున్న బాలబాలికలకు యూనిఫాం, షూ తదితర వస్తువులతో కూడిన కిట్‌ను అందిస్తున్నారన్నారు. అన్నదానంతో కీర్తి గడించిన నిత్యాన్నదాత డొక్కా సీతమ్మ పేరున డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంకు పెట్టగా, మన బడి, మన భవిష్యత్ కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. బాలికా రక్ష పేరుతో బాలికలకు శానిటరీ నాప్కిన్స్ అందజేస్తారని, విద్యలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు అబ్దుల్ కలాం ప్రతిభ పురస్కారం పేరుతో నగదు పురస్కారం, మెడల్, ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించను న్నారు. గతంలో చిక్కీలను, గుడ్లను కూడా జగన్ బొమ్మతో అందించగా కూటమి ప్రభుత్వం రాజ ముద్రతో చిక్కీలు పంపిణీ చేస్తున్నారు. మహనీయుల పేర్లు పెట్టటం వల్ల విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించగలుగుతారన్నారు. సానుకూల దృక్పథంతో అని విద్యాలయాలను అభివృద్ధి పరచాలన్నారు.

భీమానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పామూరు : నూతనముగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఎం భీమా నాయకక్‌ను శనివారం మండల టిడిపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కాబోయే కనిగిరి ఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ సర్పంచ్ డివి మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, నర్సింగ్ సాంబయ్య, ముబీనా మౌలాలి తదితర టిడిపి నాయకులు సీఐ భీమానాయక్ ను అభినందించిన వారిలో ఉన్నారు.

దత్త క్షేత్ర కాలనీలో చోరీ

విశాలాంధ్ర - **వేటపాలెం** : మండల పరిధిలోని చెల్లారెడ్డిపాలెం పంచాయతీ దత్తక్షేత్ర కాలనీలో శుక్రవారం ఇంటి తాళం పగలగొట్టి చోరీ జరిగిన ఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు ఆమె రిమ్స్ హాస్పటల్లో ఉద్యోగ నిమిత్తం ఉదయం 10 నుండి సాయంత్రం 6.30 వరకు ఇంటికి తాళం వేసి వెళుతుంటానని,అబ్బాయి ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్నాడని,భర్త తనతో ఉండరని తెలిపింది.రాత్రి 7 గంటలకు ఇంటికి చేరగానే ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో పాటు ఇంట్లో వస్తువులు పడి ఉన్నాయని,బీరువా తెరచి ఉందని,బీరువాలో ఉండవలసిన రెండున్నర తులాల బంగారు చైను,రూ.48 వేలు నగదు,20 వేల విలువగల ఎంఐ 33 ఇంచ్ టివి దొంగతనానికి గురైనట్లు గుర్తించడం జరిగిందన్నారు.మరుసటి రోజు ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల చెప్పిన వివరాలను నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.అనుమానితుడిగా ఉన్న చేనేతపురి కాలనీకి చెందిన రాజశేఖర్ అనే ఆటో డ్రైవర్‌ను దర్యాప్తు నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

బాపట్ల డిఎస్పీగా రామాంజనేయులు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - **బాపట్ల** : బాపట్ల డిఎస్పీగా జి.రామాంజనేయులు శనివారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.ప్రతి ఒక్కరు కూడా పోలీస్ వారికి సహకరించాలని కోరారు. బాపట్లలో పనిచేసిన మురళీకృష్ణ ఇటీవల మంగళగిరి బదిలీ ఆయ్యారు.

పెంపుడు జంతువులను రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - **చీరాల రూరల్** : రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మౌఖిక ఆదేశాల మేరకు పట్టణ ప్రజలు పెంపుడు జంతువులయిన పశువులను, కుక్కలను వీధుల్లోకి వదలరాదని చీరాల మునిసిపల్ కమిషనర్ కె.చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు.వాటిని రోడ్ల పైకి వదలడం వలన పాదచారులకు, వాహన చోద కులకు ప్రమాదాలు జరుగుతు న్నందున యజమానులు వాటిని రోడ్ల పైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపా రు.పబ్లిక్ ప్రాంతాలలో ఏర్పంచిన వివిధ ఫ్లెక్సీలను, బ్యా నర్లను స్వచ్ఛందంగా తొలగించాలన్నారు. పట్టణ సుందరీకరణకు అందరూ సహకరించాలని కోరారు.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామ: డోర్ నెం.5-1-451, అరండల్‌పేట, పాత పల్నాడు బస్టాండు దగ్గర, నరసరావుపేట వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNRS00550859/**675434, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ బోయలపల్లి ఫకీరయ్య, తండ్రి: బుడ్డయ్య, శ్రీమతి బోయలపల్లి తిరుమలమ్మ, భర్త: ఫకీరయ్య, ఆర్‌యస్ నెం.480, డోర్ నెం.6-94, కంకణాలపల్లి గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి-523326, శ్రీ కొమ్ము వెంకటయ్య, తండ్రి: కొండయ్య, సమీప డి.నెం.6-94, కంకణాలపల్లి గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి-523326. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,10,816/- (ఒక లక్ష పదివేల ఎనిమిదివందల పదహారు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, ప్రకాశం జిల్లా, నాదెండ్ల, త్రిపురాంతకం, కంకణాలపల్లి, డి.నెం.6-94, ఆర్‌యస్ నెం.480లోని 1349 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: పంచాయితి రోడ్డు, తూర్పు: యం. ప్రభుదాసు గారి ఇల్లు, దక్షిణం: బామోసు గారి భూమి, ఉత్తరం: బి. పల్లె ఏసయ్య గారి ఇల్లు.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNRS00560738/**684381, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ బోయలపల్లి హుస్సేన్, తండ్రి: గాలయ్య, శ్రీమతి బోయలపల్లి విమలమ్మ, భర్త: హుస్సేన్, శ్రీమతి బోయలపల్లి లలితమ్మ, భర్త: గాలయ్య, ఆర్‌యస్ నెం.480, డోర్ నెం.6-92ఇ, కంకణాలపల్లి గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి-523326, శ్రీ బోయలపల్లి జాన్, తండ్రి: పెద్ద కాసయ్య, సమీప డి.నెం.6-92ఇ, కంకణాలపల్లి గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి-523326. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,12,204/- (ఒక లక్ష పన్నెండువేల రెండువందల నాలుగు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, ప్రకాశం జిల్లా, త్రిపురాంతకం మండలం, కంకణాలపల్లి, డి.నెం.6-92ఇ, ఆర్‌యస్ నెం.480లోని 2288 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: బి. జాన్ గారి ఇల్లు, తూర్పు: బి. తిరుపాల్ గారి ఇల్లు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: వి. పోలమ్మ గారి భూమి.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNRS00616166/**752234, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ మేకల శ్రీను, తండ్రి: బక్కయ్య, శ్రీమతి మేకల గోవిందమ్మ, భర్త: శ్రీను, ఆర్‌యస్ నెం.482, డి.నెం.2-126-13, ముదివేముల గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి-523326, శ్రీ మురికిపూడి ఆరోగ్యం, తండ్రి: ఆదాం, సమీప డి.నెం.2-126-13, ముదివేముల గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి-523326. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,14,864/- (ఒక లక్ష పద్నాలుగువేల ఎనిమిదివందల అరవైనాలుగు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, ప్రకాశం జిల్లా, కంకణాలపల్లి, త్రిపురాంతకం మండలం, ముదివేముల గ్రామం, డి.నెం.2-126-13, ఆర్‌యస్ నెం.482లోని 1645.47 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: పంచాయితి రోడ్డు, తూర్పు: యం. పుల్లయ్య గారి ఖాళీ స్థలం, దక్షిణం: పంచాయితి రోడ్డు, ఉత్తరం: వి. కోటయ్య గారి ఖాళీ స్థలం.

స్థలం: గుంటూరు — **సం/- అధీకృత అధికారి**

తేది: 20-08-2024 — **M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రేపల్లె పురపాలక సంఘం, రేపల్లె

హెచ్చరిక / పబ్లిక్ నోటీసు

రేపల్లె పురపాలక సంఘ పరిధిలోని ప్రజలకు తెలియజేయడము ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము/ప్లాట్లు ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారకముగా లేఅవుట్లు వేసియున్నారు.

క్ర.సం.	అనధికార లేఔట్ పేరు/ లేఔట్ యజమాని/డెవలపర్ పేరు	విస్తీర్ణము (ఎకరాలు)	సర్వే నెంబరు	గ్రామము	మండలం
1	నియర్ అక్కిలేరు , 16 th వార్డ్	2.77	134/2B,134/11 of Isukapalli	ఇసుకపల్లి	రేపల్లె టౌన్
2	కంపోస్ట్ రోడ్డు	0.48	58-1A OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
3	1st వార్డ్, నియర్ పుర ట్యాంక్	2.05	104/1(p)	రేపల్లె	రేపల్లె టౌన్
4	1st వార్డ్, నియర్ పుర ట్యాంక్	3.64	104/1(p)	రేపల్లె	రేపల్లె టౌన్
5	1st వార్డ్, నియర్ పుర ట్యాంక్	2.31	104/2(p)	రేపల్లె	రేపల్లె టౌన్
6	1st వార్డ్, నియర్ పుర ట్యాంక్	3.75	104/2(p), 104/5(p)	రేపల్లె	రేపల్లె టౌన్
7	కటిల రోడ్డు, ఆర్. కె మోడల్ స్కూల్ రోడ్డు	7.4	247(p),275(p), 276/1(p), 276/2(p), 276/3, 276/4, 276/5, 276/6, 276/7, 276/8 (p)	రేపల్లె	రేపల్లె టౌన్
8	పెనుముడి రోడ్డు	3.3	418/3B(p), 419/3A, 420(p)	రేపల్లె	రేపల్లె టౌన్
9	పెనుముడి రోడ్డు	2.79	419(p), 420(p)	రేపల్లె	రేపల్లె టౌన్
10	పెనుముడి రోడ్డు	1.04	142-2, 142-3(P) of Repalle	రేపల్లె	రేపల్లె టౌన్
11	లోయ వారి స్ట్రీట్	1.28	306-2 (P) OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
12	కంపోస్ట్ రోడ్డు,పాదికాన రోడ్డు	4.83	71-1, 71-2, 71-3,71-4C,71-5,71-6,71-7,71-8,71-9 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
13	కంపోస్ట్ రోడ్డు	40	70-3A, 70-3C OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
14	పాదికాన రోడ్డు	5.53	74-1, 74-2, 74-3, 74-4, 74-5 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
15	వుయ్యూరి వారి పాలెం రోడ్డు, బిసైడు రైల్వే ట్రాక్	11.95	1-1, 1-2, 1-3, 1-4,1-6, 1-7, 1-8, 2-1(P), 2-2(P), 2-3(P), 3-1, 3-2, 3-3, 3-4, 4-1, 4-2(P), 4-3(P), 4-4, 4-5(P) OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
16	నేతాజీ కాలనీ	2.12	48-2,48-3,48-4,48-5,48-6, 48-7 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
17	కంపోస్ట్ రోడ్డు	19.96	58-2, 58-3,59,60,61,62 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
18	ఉప్పూడి రోడ్డు	7.5	246/1A,1B,1C,2 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
19	1stవార్డ్ , పెనుముడి రోడ్డు	5.1	104/7	రేపల్లె	రేపల్లె టౌన్
20	ఉప్పూడి రోడ్డు	0.5	74/2 OF ISUKAPALLI	ఇసుకపల్లి	రేపల్లె టౌన్
21	పెనుముడి రోడ్డు	0.72	423/3	రేపల్లె	రేపల్లె టౌన్
22	పెనుముడి రోడ్డు	0.68	142(p), 143(p)	రేపల్లె	రేపల్లె టౌన్
23	అరవపల్లి రోడ్డు	7.66	298/10(P), 301/3(P), 300/1(P), 318/1/A(P), 318/2/A(P), 318/3/A(P), 318/4/A, 318/5/A(P)	రేపల్లె	రేపల్లె టౌన్
24	ఉప్పూడి రోడ్డు	0.8	258/2 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
25	ఉప్పూడి రోడ్డు	1.5	75/4 OF ISUKAPALLI	ఇసుకపల్లి	రేపల్లె టౌన్
26	డొంక రోడ్డు	1.5	277/1 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
27	డొంక రోడ్డు	5.24	246/3,4,5 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
28	ఉప్పూడి రోడ్డు	2.2	244/3 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
29	పెనుముడి రోడ్డు	1.04	142/2, 142/3(p)	రేపల్లె	రేపల్లె టౌన్
30	పెనుముడి రోడ్డు	2.26	140(p), 141(p)	రేపల్లె	రేపల్లె టౌన్
31	అరవపల్లి రోడ్డు	1.94	315/1, 315/2, 315/3	రేపల్లె	రేపల్లె టౌన్
32	ఉప్పూడి రోడ్డు	2.07	249/1,2 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
33	యానాది కాలనీ	1.24	46/8, 46/9 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
34	ఉప్పూడి రోడ్డు	0.8	81/4A1,4B1 OF ISUKAPALLI	ఇసుకపల్లి	రేపల్లె టౌన్
35	ఉప్పూడి రోడ్డు	0.9	247/2A,2C OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
36	ఉప్పూడి రోడ్డు	4.35	250 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
37	ఉప్పూడి రోడ్డు	0.61	257/2 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
38	ఉప్పూడి రోడ్డు	1	75/3 OF ISUKAPALLI	ఇసుకపల్లి	రేపల్లె టౌన్
39	డొంక రోడ్డు	2.3	278,279 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్
40	డొంక రోడ్డు	5	285 OF REPALLE	రేపల్లె	రేపల్లె టౌన్

కావున పైన తెలియపరిచిన లేఔట్ నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజి సదుపాయాలు కల్పించబడవు. దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక : అనధికార లేఔట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానులు లేదా డెవలపర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

Roc No.20/2016/G1, Dt : 23-8-2024

కమీషనరు,I/C రేపల్లె పురపాలక సంఘం

యశ్వంత్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక యశ్వంత్ హై స్కూల్ లో శనివారం కృష్ణాష్టమి ముందస్తు వేడుకలు డైరెక్టర్ కర్నాటి గౌరీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోలాటం, డాన్సులు అలరించాయి. కృష్ణుడు, గోపిక, రాధా వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన ఉట్టి పందాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

సెయింట్ మార్క్ స్కూల్‌లో...

విశాలాంధ్ర-పామూరు : ఈనెల 26వ తేదీన శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని స్థానిక సెయింట్ మార్క్స్ స్కూల్ నందు శనివారం వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేషధారణలతో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భముగా సెయింట్ మార్క్ స్కూల్ అధినేతయం జయకుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జననం జీవితం అనేక కష్టాలతో ప్రారంభమైనదని, ఏనాడూ బాధపడకుండా తోటి వారిని సంతోషంగా ఉంచాడన్నారు. కృష్ణుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఎన్ని అవాంతరాలు ఎదురైన లక్ష్యం సాధించడంలో వెనకాడవద్దని సందేశం ఇచ్చారు.

వివాహ వేడుకల్లో బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు : సిఎస్ పురంకు చెందిన ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు, రత్నకుమారి దంపతుల కుమార్తె డాక్టర్ సంధ్యకు పామూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన చెన్నం శెట్టి వెంకట నారాయణ, విజయలక్ష్మి దంపతుల కుమారుడు డాక్టర్ వీర నరేంద్ర వర్మతో వివాహ మహోత్సవ వేడుకలు స్థానిక పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపం నందు శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్ పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారథి, డాక్టర్ గద్దె ఏడుకొండలు, పువ్వాడి వెంకటేశ్వర్లు, అల్లు శ్రీనివాసులు, బుజ్జి బ్రదర్స్, పోక నాయుడు బాబు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను శనివారం గుంటూరు ఉప విద్యాశాఖధికారి పి.వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో క్రమ పద్ధతిలో భవిష్యత్తు ప్రణాళిక తయారుచేసుకోవాలని అన్నారు. క్రమపద్ధతిలో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు. ఉర్దూ డీఐ ఎండీ ఖాసీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీస్ అమలుకు 'పల్లెనిద్ర'

- నేరాలను నియంత్రణకు సమర్థవంతమైన విధానం
- వ్యక్తుల,పాత నేరస్తుల కదలికలపై పటిష్ట నిఘా
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు,ఫ్రెండ్లీ పోలీస్ సింగ్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు, గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం పల్లె నిద్ర అనే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చేపట్టారు.ఎస్పీ ఆదేశాలతో ఆగస్టు గత రెండు రాత్రులు ఎస్సై ఆపై స్థాయి పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు.స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం సేకరించికున్నారు.పాత నేరస్తులు,చెడు నడత కలిగిన వ్యక్తుల యొక్క గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ చందోలు గ్రామంలోని హరిజనవాడలో,చీరాల డిఎస్పీ పి.జగదీష్ నాయక్ చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పల్లె నిద్ర అనేది పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాల్లోనే రాత్రి పూట ఉండి ప్రజలతో నేరుగా మాట్లాడటానికి,వారి సమస్యలను తెలుసుకోవడానికి,సమకాలీన సమస్యలకు తక్షణ పరిష్కారాలు కనుగొనడానికి,చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క సమాచారం తెలుసుకోవడానికి,గ్రామ పరిధిలో నివాసముంటున్న కొత్త వ్యక్తులు, అనుమానితుల వివరాలను సేకరించేందుకు, స్థానికంగా ఉన్న స్థల వివాదాలు, వర్గ విభేదాలను తెలుసుకొనేందుకు, పేకాట కోడిపందాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడం చేసేందుకు నిర్వహిస్తున్న ఒక ప్రత్యేకమైన కార్యక్రమమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీసు అధికారులు వారి పరిధిలోని గ్రామాలు వార్డులలో రాత్రిపూట బసచేసి ఆ గ్రామంలోని ప్రజలతో సమావేశమై ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి,సైబర్ నేరాల గురించి వివరించి వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.గ్రామ పరిధిలో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా,గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించిన సమాచారాన్ని ప్రజల వద్ద నుండి సేకరించి,ఆ గ్రామంలో శాంతిభద్రతలపరంగా ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తుల యొక్క గృహాలను,గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల యొక్క గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వారు మరల ఎటువంటి నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.పల్లె నిద్ర కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వారి గ్రామ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని,చెడు నడత కలిగిన వ్యక్తులు,కొత్త వ్యక్తుల యొక్క కదలికలను గురించిన సమాచారం పోలీస్ శాఖకు తెలియపరచాలన్నారు.జిల్లాలో శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించేందుకు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మరింత సమర్థవంతంగా నేరాలను, అసాంఘిక కార్యకలాపాలను కట్టడికి అవకాశం ఉంటుందన్నారు.

వర్షాల కోసం గ్రామదేవతలకు బోనాల సమర్పణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలంలోని నరసాయిపాలెం గ్రామంలో వానలు కురవాలని గ్రామ దేవత అయిన పోలేరమ్మలకు సామూహిక బోనాలు సమర్పించారు. గ్రామంలో నెలకొన్న దేవతలకు మూడు రోజులుగా జలాభిషేకం సమర్పించి శనివారం గ్రామంలో గ్రామ దేవతకు బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వానలు కురవాలని గ్రామంలో ఎటువంటి కీడు జరక్కుండా గ్రామంలో పశువులు పాడి పంట ఎటువంటి అంటువ్యాధులు సోకకుండా గ్రామం సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి ప్రతి ఇంట సిరులు పండాలని వేడుకున్నారు. గ్రామ శివారులో ఉన్న అమ్మవారి దగ్గరకు భారీగా బోనాలతో ఊరికింపుగా వెళ్లి తమ కోరికలు తీరాలని వేడుకున్నారు.

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బాపట్ల కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్ఓతో మాట్లాడినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఘటనపై వెంటనే స్పందించి వైద్యులకు తగిన ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. గుంటూరులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కార్యశాల అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సత్య కుమార్ యాదవ్ సమావేశ అనంతరం మీడియాతో మాట్లాడారు. కొత్త మెడికల్ కాలేజీల్లో ఫ్యాకల్టీ సమస్య ఎక్కువగా ఉందని, ఎన్ఎంసీ కొత్త మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్స్ అనుమతి ఇవ్వడం లేదన్నారు. అన్ని చర్యలు తీసుకుని అడ్మిషన్స్ వచ్చేలా చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ, రామకృష్ణారెడ్డి, పాలపాటి రవి కుమార్, చెరుకూరి తిరుపతిరావు, భీమినేని చంద్రశేఖర్, యశ్వంత్, సుబ్బారావు, ఉమామహేశ్వరావులు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాకుమెంట్స్ పోయినవి

నేను నావద్ద గల ఆస్తి తాలూకా ల్యాండ్ డాకుమెంట్స్ అయిన ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు గల 1వ పుస్తకము నందు, **1228 వాల్యూమ్, 237 నుంచి 239 పుటలలో, దస్తావైజు నంబరు 4053/ 1991, మరియు 1229 వాల్యూమ్, 368 నుంచి 370 పుటలలో, దస్తావైజు నంబరు 4054 /1991** నందు గల టంగుటూరు గ్రామ పంచాయతి నందు గల గ్రామ సర్వే నెంబర్ **631 మరియు 632** నందు గల య **2.0025** సెంట్లు మరియు **2.53** సెంట్లు గల ల్యాండు కలదు. సదరు డాక్యూమెంట్లు నేను నావద్ద దాచి పెట్టుకొని ఉన్నాను. అవి నేను అవసరం కొరకు చూడగా అవి నాకు కనిపించలేదు. నా ఆరోగ్య రీత్యా వాటిని ఎక్కడ పెట్టానో నాకు గుర్తుకు రావటం లేదు. కావున ఈ విషయమును మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

బెల్లం కోటయ్య, తండ్రి హనుమయ్య
చెల్లెమ్మ తోట,టంగుటూరు గ్రామం మరియు మండలం
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు

ఏ ఎస్ నంబర్.106/2023

బిట్వీన్
బత్తుల అజయ్ బాబు ..... అపిలెంట్
అండ్
అనుముల శెట్టి ప్రీతి కిరణ్ పై 4గ్గిరా
.... రెస్పాండెంట్

టు
ఊటుకూరి మహాలక్ష్మమ్మ, భర్త హనుమంతరావు
గానుగ పాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.... అను వారికి

పై నెంబర్ అప్పీల్ అపిలెంట్ ఒంగోలు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో తీర్పు కాపాడిన ఓ ఎస్ నంబర్. **132/2012** పై దాఖలు చేసి యున్న అప్పీల్ తేదీ. **30-08-2024** నకు కేసు కు సంబంధించి మీ యొక్క అక్షేపణలను పై తేదీ నాడు ఉదయం గం.10:30 ని. శ్రీయుత పైకోర్టు వారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుసుకోవలసినది. లేనియెడల మీయొక్క పరోక్షమందు కేసు విచారించి తీర్మానం చేయబడును అని తెలుసుకునేది.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
వాయిదా తేదీ.30-08-2024

అప్పిలెంట్ తరఫు అడ్వకేట్స్
చెక్క బాల చెన్నయ్య, పెన్నా నాగరాజు
అడ్వకేట్స్, ఒంగోలు.

బాధిత కుటుంబాలను మంత్రి గొట్టిపాటి పరామర్శ

విశాలాంధ్ర - కొరిశపాడు : రావినూతల గ్రామంలో ఇటీవల మృతిచెందిన వరికళ్ళ శివమ్మ,చప్పిడి లలితమ్మ,కొండ్రు ఆదిలక్ష్మిల కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాల వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కారుసాల నాగేశ్వ రరావు,గురు బాబు,మోపర్తి లక్ష్మీనారాయణ,కుంద్ర ప్రసాద్,బడుగు కోటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖైదీలకు చట్టాలపై అవగాహన ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - రేపల్లె : సబ్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు న్యాయస్థానాలలో అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం సాయంత్రం రేపల్లె సబ్ జైల్‌లో ఖైదీలకు వివిధ చట్టాల అమలు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌తో అరెస్టులు,బెయిలు,ఉచిత న్యాయ సహాయం ఎలా పొందవచ్చు దానికి సంబంధించిన చట్టాలు గురించి ఖైదీలకు వివరించారు.సబ్ జైల్లో అందుతున్న భోజన వసతులు,ఇతర సదుపాయాల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ కొండపల్లి శ్రీనివా సరావు,సబ్ జైలు అధికారి టి.వెంకటేశ్వర రావు,జైలు సిబ్బంది,కోర్టు సిబ్బంది,కోర్టు కానిస్టేబుళ్లు, ఖైదీలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుదాం

- కరణం వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రజా సమస్యలపై కలసికట్టుగా పోరాటం చేద్దామని చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కరణం వెంకటేష్ అన్నారు.మునిసిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు,పట్టణ,మండల వైకాపా నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదామన్నారు.ప్రజా క్షేత్రంలో ఉండి వారి సమస్యలపై పోరాడి ప్రజల అభిమానం చూరగొందామని దిశా నిర్దేశనం చేశారు. మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రాగేనీరు స్వచ్ఛమేనా..?

◈ పుట్టగొడుగులలా వాటర్ ప్లాంట్‌లు ◈ పేరొందిన కంపెనీలలో సైతం కల్తీనీరు

◈ విస్తరిస్తున్న డయేరియా ◈గాలిలో ప్రజల ప్రాణాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రతి మనిషికి జీవాధారం త్రాగునీరు గతంలో బావులు చేతి పంపుల ద్వారా వచ్చిన నీటిని ప్రజలు గృహోపయోగాలకు త్రాగునీటికి వాడేవారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజలలో వచ్చిన మార్పును బట్టి మినరల్ వాటర్ వాడకం బాగా పెరిగింది.చిన్న చిన్న గ్రామాలలో సైతం పుట్టగొడుగులలా మినరల్ వాటర్ ప్లాంట్‌లు వెలిశాయి.క్రమంగా ప్రజలు ఈ నీటికి ఆకర్షితులై 20 లీటర్ల నీటిని రూ.20.25లకు కొనుగోలు చేస్తూ ఉన్నారు.అయితే ఈ నీటి నాణ్యత విషయంలో ప్రస్తుత కాలంలో చర్చ మొదలైంది.అసలు ఈ నీరు త్రాగేందుకు ఉపయోగపడేదా లేదా అనారోగ్య పాలు చేసేదా అన్న అనుమానం ప్రజల్లో మొదలైంది.దీనికి కారణం లేకపోలేదు ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కిన్లే కంపెనీ వాటర్ సైతం నకిలీకి గురి అయింది.కంపెనీవారు గాని,అధికారులు గాని వీరిపై అలని చర్యలు తీసుకోకపోవడంతో మార్కెట్లో విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయి.అంతేకాకుండా పది రూపాయల లీటర్ వాటర్ బాటిల్ పేరుతో పేరు ఊరు లేని కంపెనీలు వాటర్‌ను మార్కెట్లో సరఫరా చేస్తున్నాయి.వాతావరణం గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు.కొన్ని కొన్ని ప్రాంతాల్లో అయితే డయేరియాతో ప్రజలు ఆసుపత్రులు పాలవుతున్నారు.నీరు కలుషితం కావడమే డయేరియాకు ఒక ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు.ఇటీవల కాలంలో గుంటూరు ప్రాంతంలో పైపులేని లీకేజీ కలుషిత నీరు తాగునీరులు కలవడంతో డయేరియా ప్రబలింది.అధికారులు తక్షణమే స్పందించి త్రాగునీటి నాణ్యతపై దృష్టి సారించి నకిలీలని అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - రేపల్లె : కోలకత్తాలోని ఆర్‌జికార్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ అత్యాచారం,హత్యను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపల్లె పట్టణంలో విద్యార్థునులతో ర్యాలీ నిర్వహించి,బస్ స్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి జస్టిస్ ఫర్ మౌమిత,నిందితులను కఠినంగా శిక్షించాలని,సేవ్ గర్ల్స్ సేవ్ ఇండియా,నో సేఫ్టీ నో వర్క్ నినాదాలతో సెంటర్ వద్ద విద్యార్థులు నినదించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం,హత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి అసలైన దోషులను కఠినంగా శిక్షించాలని,మహిళలకు, మహిళ డాక్టర్లకు,దేశంలో విద్యార్థులకి భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఉన్న చట్టాలు విద్యార్థులకు,వైద్యులకు, వైద్య రంగంలోని ఉద్యోగులకు భద్రత కల్పించడంలేదని విమర్శించారు.ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థునులు, మహిళలకి రక్షణకోసం కఠినమైన చట్టాలు అమలు చేయాలని మహిళలకు భద్రతకల్పించే విధంగా చట్టసభల్లో కొత్తచట్టాలు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం,పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిందితులను పట్టుకోని అరెస్టు చేయడం విఫలం చెందిందని, అక్కడ ఒక మహిళగా ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగుతూ మహిళలకు రక్షణకల్పించలేకపోవడం సిగ్గుచేటన్నారు.పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిందితులను కాపాడే విధంగా కళాశాల ప్రిన్సిపల్ పట్ల ఉదాసీనంగా వ్యవహరించి సంజయ్ ఘోషను వేరే కళాశాలలో ట్రాన్స్ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వడం,ఘటన జరిగిన వాళ్లకి ప్రక్కన రూములు మరమ్మత్తులు చేయడానికి అనుమతిఇచ్చి పనిచేయడం అక్కడున్న సాక్షాధారాలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు కేసును పక్కదో పట్టించడానికి ప్రయత్నం చేసినట్లుగా ఉంది,న్యాయంకోసం ముఖ్యమంత్రి రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలియచేసి దోషులను పట్టుకోపోవటం,శిక్షించకపోవడం హాస్యాస్పదంగా ఉందని, సిబిఐ ఎంక్వైరీ తరగతిగతంగా పూర్తిచేసి అసలైన నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించకపోతే,ఈ ఉద్యమాల్ని మరింత ఉధృతం చేస్తామనివారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ,ఎస్ఎఫ్ఐ రేపల్లె డివిజన్ నాయకులు వై.నవీన్, పి.ఏలీయా, వై.నాగార్జున, బి.వంశీ,పి.నికిత,పి.భవాని డివైఎఫ్ఐ నాయకులు కే.గోపి,కేవీ.లక్ష్మణరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో ఘటన దురదృష్టకరం

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో జరిగిన ఘటన దురదృష్టకరమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయంలో ప్రయోగం వికటించి విషవాయువు వెలువడి 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించారు. కలెక్టర్ వెంకట్ మురళికి,జెసి సుబ్బారావుకి ఫోన్ చేసి ప్రాంతీయ వైద్యశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు.ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు.విద్యార్థులకు సత్వర వైద్యం అందించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ సిద్ధార్ధను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు.

దేవిశ్రీకి గిన్నిస్ బుక్ అవార్డు

విశాలాంధ్ర - పర్చూరు : సృష్టి ఆర్ట్స్ అకాడమీ ఒంగోలుకు చెందిన విద్యార్థిని ఆదిపూడి దేవిశ్రీ 150 అడుగుల వెడల్పున వాటర్ పెయింట్‌తో వేసిన మహాత్మ గాంధీ చిత్రానికి లభించిన గిన్నిస్ అవార్డును శనివారం సాయంత్రం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా ఆదిపూడి దేవిశ్రీ అందుకున్నారు.చిత్రలేఖనంలో అసమానమైన ప్రతిభాపాటవాలు చాటుతున్న చిన్నారి దేవిశ్రీ మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షిస్తూ దేవిశ్రీకి అభినందనలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున చిన్నారికి తమ తోడ్పాటు నందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారి తల్లి దండ్రులు ఆదిపూడి నరేంద్ర,నాగలక్ష్మి పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం ఘటనపై విచారణ జరపాలి

- జమీల్ అహ్మద్ బేగ్

విశాలాంధ్ర - బాపట్ల : సూర్యలంకలోని కేంద్రీయ విద్యాలయంలో తరగతి గదిలో శనివారం అనారోగ్యకర విష వాయువులు వెలువడటంతో 24 మంది విద్యార్థులు అస్వస్థులు కావడంపై రాష్ట్ర నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి ఘటనలు జరుగుతాయని,ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా అస్వస్థతకు గురై బాపట్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని మాధురిని జమీల్ అహ్మద్ బేగ్ పరామర్శించారు. మిగిలిన విద్యార్థులు చికిత్స అనంతరం డిశ్చార్జి చేసినట్లు వైద్యులు తెలిపారన్నారు.ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.